

"బాబూజీ! టైమెంతయుంది?"

పై బెర్తు మీది గడ్డపాయన కింద నున్న కల్లీ లాల్‌ని హిందీలో అడిగాడు.

"ఇందాకటి కంటె పావు గంట ఎక్కువ" అని తెలుగులో జవాబిచ్చి, ఓరగా పక్క నున్న బట్టతల మీద నుంచి అతని పక్కనున్న మీనాక్షిని చూశాడు కల్లీ లాల్.

జోకు పేలింది.

రెస్పాన్సొచ్చింది.


మీనాక్షి నవ్వింది.

• • •

ప్లాట్‌ఫారమ్ అనిర్వచనీయమైన కోలాహలంగా ఉంది. ట్రాన్స్‌ఫర్ అయి వెళ్లిపోతున్న వారు, వారిని దిగబెట్టడానికి వచ్చిన వారు, 'కలర్' కోసం వచ్చినవారు, కాలక్షేపంకోసం వచ్చినవారు, పని ఉన్న వారు, లేనివారు, ఇంట్లోని బాధల నుంచి తాత్కాలికపు ఉపశాంతికై ఇరవై పైసలు మాత్రమే ఖర్చుపెట్ట దలచిన వాళ్లు, ఆ రోజు భోజనానికి న్యాయంగానూ, అన్యాయంగానూ సంపాదించాలని వచ్చిన వాళ్లు, కొంప లంటుకు పోతున్నట్లు అటు ఇటు తిరుగుతున్న రైల్వే వాళ్లు, 'ఏం ఖర్మరా, భగవంతుడా, రోజూ చూసే ప్లాట్‌ఫారమే ఇది' అనుకొంటున్న వాళ్లు, ఏమీ అనుకోని వాళ్లు, తమ కున్న పనేమిటో తెలియకుండానే పరుగెడుతున్న శునకరాజాలతో అతి కోలాహలంగా ఉంది ఆ ప్లాట్‌ఫారమ్.

హడావుడిగా ఒక కంపార్టుమెంటు లోకి దూరిన కల్లీ లాల్ గబగబా ఒక బెర్తు దగ్గరకు వెళ్లాడు. రెండో వైపు నుంచి అంత వేగంతోనూ జొరబడిన ఒక గడ్డపాయన అదే బెర్తు దగ్గరకు చేరి, గబుక్కున తన హోల్డాలు దానిపైన పడేశాడు. కల్లీ లాల్ కూడా తన చేతి లోని బ్రీఫ్ కేసు దానిమీద పడేసి "నేనే ముందు పడేశా" నంటూ వాదనకు దిగాడు. గడ్డపాయన నీళ్లుకారి, హోల్డాలు తీసుకోబోయాడు. మెతక వాడు ముందెళ్లినా వెనకపడక తప్పదు.

ఇంతలో ఒక బట్టతలాయన, కంగారు చూపుల కోమలాంగి ఆ భాగంలోకి రావటంతో కల్లీ లాల్ ఉద్దేశం మారింది. 'ఎవరీ మీనాక్షి?' అనుకొన్నాడు ఆ కళ్లు చూసి. చటుక్కున 'బ్రీఫ్ కేస్' అందుకొని కిటికీ పక్కన చతికిలపడ్డాడు. ముసలాయన రుసరుసలాడుతూ కల్లీ లాల్ పక్కన ఒక సంచీ, ఆ పక్కన ఒక తువ్వాలు పడేసి, వెనక్కి వెళ్లి కూలీ చేతిలోని సామాన్లు అందుకొన్నాడు.



ప్రత్యర్థి ఎందుకు తప్పుకొన్నాడో తెలియకపోయినా, బెర్తు దక్కింది— అదే చాలు నన్నట్టు గబగబా హోల్డాలు పరుచుకొని, అప్పటికీ అది తన స్వంతం అవదేమోనన్నట్టు బెర్తు మీది కెక్కి కాళ్ళు చాచుకొని పడు కొన్నాడు గడ్డపాయన.

ప్లాట్‌ఫారమ్ మీద ఎంత కోలాహ లంగా ఉందో, కంపార్ట్‌మెంటులో కూడా ఇంచుమించు అంతగానూ ఉంది.

మనిషికి ఉండడానికి కావలసినవాటిలో ఒకటైన స్థలం సంపాదించుకొన్నాక, కొంతమంది మూటలు, పెట్టెలు విప్పి, జంతికలు, చేగోడీలు, బిస్కట్స్ వంటి తినుబడి పదార్థాలు తీస్తున్నారు. కొందరు పిల్లలకు తినబెడుతున్నారు. మరి కొందరు తాము తింటూ పిల్లల్ని ఊరుకో బెడు తున్నారు.

• • •

"బాబూజీ! టైమెంతయుంది?" పై బెర్తు మీది గడ్డపాయన క్రింద నున్న కల్కి లాల్చీని హిందీలో అడిగాడు.

"ఇందాకటి కంటే పావుగంట ఎక్కువ" అని తెలుగులో జవాబిచ్చి ఓరగా పక్కనున్న బట్టతలమీద నుంచి అతని పక్కనున్న మీనాక్షిని చూశాడు కల్కి లాల్చీ.

జోకు పేలింది. రెస్పాన్సొచ్చింది. మీనాక్షి నవ్వింది.

మనిషి తన స్వార్థంకోసం తోటి మనిషిని మోసం చేస్తాడు. అందరికంటే తనే తెలివయినవాడినని భ్రమపడి తోటి వారిలో తన ఆధిక్యం నిరూపించుకోవడం కోసం ఎదుటి వాడిని హీనపరిచి, వత్తి వెర్రి వెధవ క్రింద జమకడతాడు.

'తాడిని తన్నేవా డొకడుంటే, వాడి తల తన్నే వా డొక డుంటాడు.'

కాలచక్ర గమనంలో తన వంతు కూడా వస్తుందని, తను కూడా ఎప్పుడో అప్పుడు 'ఫూల్' అవుతాడని ఊహించ డానికి మనస్కొప్పదు.

"బాబూజీ ... టైమ్ ..." ఇక వీడు వదిలేటట్టు లేడు అనుకొన్నాడో ఏమో? ఈసారి సరిగా జవాబిచ్చి, సిగరెట్ అంటించుకొని స్తిమితంగా ఊర్చున్నాడు కల్కి లాల్చీ.

అతను కంపెనీ పని మీద హైదరా బాదు వచ్చాడు. పని పూర్తి చేసుకుని వాల్తేరు తిరిగి పోతున్నాడు. ఇది అతనికి మామూలే. కాకపోతే ఈ సారి పెలరోజుల తరవాత వెళుతున్నాడు. చక్కపెట్టవలసిన పనులు, చెయ్యవలసిన ఘనకార్యాలు అన్ని ఉన్నాయి మరి!

ఈసారి వాల్తేరు చేరగానే చెయ్య వలసిన పనుల గురించి ఆలోచిస్తున్నా డతను.

ఆలోచిస్తున్నాడన్న మాటేగాని, మీనాక్షి మీద ఒక కన్ను పడేసి ఉంచాడు. మధ్య మధ్యలో విట్లు వేసి, అనవసర ప్రసంగం చేసి మీనాక్షి దృష్టిలో తెలివైనవాడుగా కనపడాలని ప్రయత్ని స్తున్నాడు. అయినా ఆలోచనల దారి ఆలోచనలది.

'వాల్తేరు చేరాక సాధ్యమైనంత త్వరలో కాంపు ఎత్తెయ్యాలి' అనుకొని తదనుగుణమైన ప్రణాళికలు వేసుకుం టున్నాడు.

కల్కి లాల్చీ చాలా తెలివైన వాడు. తన మిత్రుని ధనాన్ని, తన అనుభవాన్ని జోడించి ఒక లాభదాయకమైన వ్యాపారం మొదలెట్టాడు.

భాగస్వామి విలాసాల పక్షి అవడం వలన వ్యాపార వ్యవహారాలన్నీ తనే స్వయంగా చూసుకొంటున్నాడు కల్కి లాల్చీ. అయిదేళ్లలో అసామాన్యమైన లాభాలు చేకూర్చాడు. భాగస్వామిగా తనకి వచ్చే వాటాలే కాక, తన కష్టానికి ప్రతి ఫలంగా ఇంకా చాలా జాగ్రత్త చేసు కొన్నాడు.

ఇప్పుడు ఆ వ్యాపారం మునిగిపో బోతున్న నావ. వేలంపాటలో దుప్పటి లాంటిది. దానిలోని రంధ్రాలు వెంటనే కనుపించేవి కావు.

ఎందుకయినా మంచిదని డబ్బు అంతా భార్య పేరనే దాచాడు. వీలున్నంత మటుకు బంగారం రూపంలో ఉంచాడు. అయితే ఈ సంగతంతా తనకు, భార్యకు తప్ప, అయిదో కంటికి తెలియకుండా జాగ్రత్తపడ్డాడు. 'మరి పగలు, రాత్రి అనకుండా, ఇల్లు, వాకిలి పట్టకుండా చేసిన శ్రమకి ఆమాత్రం లాభం ఉండ వద్దూ? అది స్వార్థమా? తాము వాల్తేరు వదిలే వేళకి వాడికి అనుభవము, నాకు

జీవితమే భ్రమ. ప్రపంచమే మాయ మనం భ్రమలో జీవిస్తూ మాయలో కలిసి పోతున్నాం. మనది కానిదాని కోసం భ్రమించడం, మనది అయినదాన్ని నిర్లక్ష్యం చేయడం సహజం.

డబ్బు మిగులుతాయి' అనుకుని నవ్వు కున్నాడు కల్కి లాల్చీ.

అసరికి బండి మంచి వేగంతో పోతూంది. గడ్డపాయన పెట్టె తల కింద పెట్టుకుని నిద్రపోతున్నాడు.

"ఒక బూర్జువా అనబడే వాడు వ్రాసిన కథని మరొక కాపిటలిస్టు సినిమా తీస్తే, అందులో మరికొంత మంది రియాక్షనరీస్ నటిస్తే ఆ సినిమా మీరు చూడటం మానేశారటండీ?" అని చాలా సీరియస్‌గా అడిగాడు ఒక మల్లు పంచ, తన ఎదురుగా కూర్చున్న రంగుల బుష్‌కోటుని. అత నేదో చెప్ప బోయాడు.

ఇంతలో ఒక సంచీలో స్టీలు సామాన్లు పెట్టుకొని ఒకతను వీళ్ల భాగంలోకి అరుచుకొంటూ రావడంతో అందరూ దృష్టి అటు మళ్ళించారు.

అతడు సంచీలో ఉన్న స్టీలు సామా న్లన్నీ తీసి పైన పెట్టాడు.

ఒక కంచం, ఒక చిన్న మల్లితుక్కు, రెండు గ్లాసులు, ఒక వాటర్ జగ్గు, ఒక కప్పు, సాసరు!

వేలంపాట మొదలెట్టారు.


రైళ్లలో ఇటువంటివి మామూలే. ఇనుము మీద స్టీలు కోటింగ్ వేసిన సామాన్లని స్టీలు సామాన్లని చెప్పి, వేలం పాటలో ఎంతకో కొంతకి అమ్మేస్తుం టారు.

తర్జన భర్జన మొదలయింది.

"అవి అసలు స్టీలు సామాన్లేనా?"

"అందులో ఏమీ అనుమానం లేదండీ. కావలిస్తే బరువు, చప్పుడు పరీక్షించుకోండి. ఉంటే మాగ్నెట్ పెట్టి చూసుకోండి. స్టెయిన్‌లెస్ స్టీలయితేనే డబ్బు లివ్వండి."

"అవునండోయ్. దీని చప్పుడు మరొకలాగుంది. మొన్నీమధ్యనే మా ఊళ్లో మోసపోయి ఒక కప్పు, సాసరు కొన్నాం. చవకగా వస్తున్నాయి కదా అని కొనేసరికి, పెలరోజులలో కోటింగ్ పోయి అసలు రూపు బయటపడింది."



"అమ్మమ్మా ... అలాగనకండి. ఈ రోజులలో అన్నీ అన్ను ఒక్కలాగే ఉంటాయి."

సందేహాలు వెలిబుచ్చుతున్నారు కాని, ఎవరూ పాడడం మానలేదు.

"పదకొండు...! ఆఖరి మాటు... పదకొండు ..."

"పన్నెండు ..." కల్లీ లాల్బీ అందుకొన్నాడు.

"పన్నెండున్నర ..." నేరోపాంటు.

వాళ్లిద్దరికీ కూడా కొనే ఉద్దేశం లేదు. సాధ్యమైనంతవరకు పాట పెంచి ఎవడయినా అభాగ్యుడు మోసపోయి అది కొంటే, చూసి సంతోషించడమే వాళ్ల ఉద్దేశం.

ఎదుటివాడిని ఫూల్ చెయ్యడంలో అన్నిటి కంటె ఎక్కువ ఆనందపడతారు కొందరు.

"పదమూడు ..."

"పద్నాలుగు ..."

"పదిహేను ..."

"పదహారు ..."

నేరో పాంటు తరవాత కల్లీ లాల్బీ అందుకోలేదు.

"పదహారు ... మొదటిసారి ..."

. . . . . .

"పదహారు !.. రెండవ సారి ..."

'చచ్చాన్రా, దేముడా' అనుకొని మీదకు చూశాడు నేరోపాంటు.

దేవుడు కనిపించలేదు కాని, చుట్టూ జరుగుతున్న గొడవకి తెలివి వచ్చి, గుడ్లప్పగించి చూస్తున్న గడ్డపాయన కనుపించాడు.

'బతికాన్రా, నాయనా' అనుకొని, "పదహారు ... మూడవసారి" అనేలోగా గడ్డపాయన్ని హిందీలో మొహమాట పెట్టి, ఆయన చేత "పదహారున్నర" అనిపించాడు నేరోపాంటు.

అక్కడితో ఊరుకోవచ్చుగా? అబ్బే! మళ్ళీ మొదలెట్టాడు.

"పదిహేడు ..." అన్నాడు.

"పదిహేడున్నర ..." అనిపించాడు.

"పద్దెనిమిది ..." మళ్లీ పెంచాడు.

"పద్దెనిమిదిన్నర..." ఈసారి తనంతట తానే అందుకొన్నాడు గడ్డపాయన.

"పంథొమ్మిది ..." ఉత్సాహం పుంజుకొన్నాడు నేరోపాంటు.

"పంథొమ్మిదిన్నర ..." "పంథొమ్మిది ముప్పావలా."

"ఇరవై ..."

ఎందుకైనా మంచి దనుకొని, మరి అందుకోకుండా ఊరుకొన్నాడు నేరోపాంటు.

ఇక ఆ గడ్డపాయన ఇరవై రూపాయలు ఇచ్చి ఎందుకూ పనికిరాని స్టీలు కోటింగ్ గల ఇనుప సామానులు తీసుకొనే మహోత్సవాన్ని తిలకించడానికి ఉత్సాహంగా ఎదురు చూస్తున్నాడు.

ఇంకెవ్వరూ కూడా పాట పెంచ లేదు.

ఇరవై రూపాయలకు వేలం పైన లయింది.

కల్లీ లాల్బీ కూడా గడ్డపాయన మోసపోతున్నందుకు ఎంతో సంతోషిస్తూ, నేరోపాంటు కంటే ఉత్సాహంగా చూస్తున్నాడు.

అయిష్టంగా మొహం పెట్టి "పాట కిచ్చుదని, అయిదు రూపాయ లిస్తాను, పాట వదులుకో"మని సామాన్ల వాడు తెగ ప్రాధేయపడ్డాడు.

"పనేమిరా వల్లకాదని, సామాన్లే ఇ"మ్మని అడిగాడు గడ్డపాయన.

ఇక చేసేది లేక, ఎంత దొంగతనంగా కొట్టుకొచ్చిన సయినా, అసలు స్టెయిన్ లెస్ స్టీలు సామాన్లు సరికొత్తవి, అంత చవకలో ఇచ్చివేయడం ఇష్టంలేకపోయినా, మరి తప్పదన్నట్టు అందించాడు సామాన్లవాడు.

గడ్డపాయన అవన్నీ అందుకొని బెర్తుపై పెట్టుకొన్నాడు. జేబులో చెయ్యి పెట్టి 'కీరింగ్' తీశాడు. అందులో ఉన్న మాగ్నెట్ తో ఒక్కొక్కటే పరీక్షించాడు. అన్నీ ఇనుపవికావని, అసలు స్టెయిన్ లెస్ స్టీలువని తేలాక రెండు పదులు తీసి ఇచ్చాడు.

అంత సామాను 'ఇరవై'కే కొట్టేసి నందుకు అందరూ అతణ్ణి అభినందించారు — ఇద్దరు తప్ప.

ఇంత హడావిడి జరుగుతున్నా, మాటా పలుకూ లేకుండా కూర్చున్నది కల్లీ లాల్బీ సరసలో చివర కూర్చున్న డబ్బా పాంటు. అతను పిటున్నింటిని ఆక్ష్రపెట్టే స్థితిలో లేదు. నాంపల్లిలో బయలుదేరిన దగ్గర నుంచి అతను అలా తన లోకంలోనే ఉన్నాడు. ఆ ఆలోచనలు అంత త్వరగా తెమిలేవి కావు.

రెండు నెలల క్రితం నానాయాతనా పడి తన నాలుగో కూతురుకి సంబంధం కుదిర్చాడు. వాళ్ళు ముచ్చటపడి తమ ఇంట్లో కాబోయే కోడల్ని పది రోజు లుంచుకున్నారు కూడాను. కాని, మరె వరు చెప్పారో కాని, ఈయన కూతురి గురించి చెడ్డగా వాళ్లతో చెప్పారు. దానితో వాళ్ళు 'మీ సంబంధం మా కొద్దు' అని వ్రాశారు.

ఈ రోజులలో ఆడపిల్లలకి సంబంధాలు కుదరడమే ఒక మహాయజ్ఞం. అటువంటిది ఒకసారి కుదిరిన సంబంధం తప్పిపోయే మాటయితే? అందులోనూ ఆ అమ్మాయి కాబోయే అత్తవారింట కొన్నాళ్ళు గడిపిన తరవాత!

ఇంత వైచ్యానికి ఎవరు ఒడిగట్టారో బోధపడలేదు అతనికి. అన్నెం పున్నెం ఎరగని ఒక అమాయకురాలిని దుష్టలగా ప్రచారంచేసి, కుదిరిన సంబంధం ఎందుకు చెడగొడతారో ఊహించగల డతను. పెళ్లి కొడుకులకు ఎంతో గిరాకీ ఉన్న ఈ రోజులలో కుదిరిన సంబంధాలు చెడగొట్టి, అవి తమ పిల్లలకు కుదుర్చు కోవడం ఒక పద్ధతి అని తెలుసు అతనికి.

మధ్యవర్తుల మాటల వల్ల, కుదిరిన సంబంధాలు చెడిపోగా, బతుకులు శూన్యమై, మోడువారిపోయిన వాళ్ళు ఉన్న ఈ సమాజంలోనే అదే మధ్యవర్తుల మాటల వలన మోసపోయి, తగని సంబంధాలు చేసుకొని, జీవితంలోకి నరకాన్ని చేజేతులా తెచ్చుకున్న వాళ్లూ ఉన్నారు.

పేటలమీద పెళ్లి చెడగొట్టి తన పెద్ద కూతురుకి పెళ్లిచేశాడు. కుదిరిన సంబంధం తప్పించి, అది తన రెండో కూతురుకి కుదిర్చాడు. తన ఇంటి కెదురుగా దిగిన కుర్రాణ్ణి మంచి చేసుకొని, అతణ్ణి తల్లి తండ్రులకు కాకుండా చేసి, మూడో కూతుర్ని కట్టబెట్టాడు. తమ బంధువుల పిల్లనే చేసుకోవాలని కొస్తున్న వాళ్లని తమ ఇంటివేపు మళ్లించుకొని నాలుగవ కూతురికి ఈ సంబంధం నిశ్చయించాడు.

ఇన్ని 'కంతి'లు ఏబాధాలేకుండా కోశాను కాని, నా 'కంతి' కోసుకున్నప్పుడున్నంత బాధ ఇంకెప్పుడూ ఎరగను — అన్నాడట వెనకటి కెవరో వైద్యుడు. అంతవరకూ ఆ నాలుగు సంబంధాల విషయంలో తను అవలంబించిన వైఖరి నీచము, రాక్షసము అనిపించలేదు.

కాని, ఇప్పుడు తిన్న దెబ్బ, అతణ్ణి 'ఆ తప్పుడు ప్రచారం చేసిన వాళ్ళు ఎంతటి దుర్మార్గులు!' అని ఆలోచింప చేస్తోంది.

'ఊరంతా తిన్న రాబందు ఒక్క గాలి వానకి సరి' అన్నట్టు ఈయన ఈ ఒక్క ఎదురు దెబ్బకే తట్టుకోలేక ఆలోచనలతో సగం పిచ్చివాడయ్యాడు.

• • •

అకస్మాత్తుగా రైలు ఒక్క కుదుపుతో ఆగడంతో ఇటు డబ్బా పాంటు, అటు కల్లీ లాల్బీ ఆలోచనలు ఆపి ఇహలోకంలో పడ్డారు. తమ అభిమాన నటుల గురించి తీవ్రంగా వాదించుకుంటూ, ఇంకు



శ్రీ వల్లీ కుమారస్వామి (మహాబలిపురం)

ఫోటో—ఎస్. జి. ఎస్. కుమార్ (నెల్లూరు)

మింప కొట్టుకొనే పరిస్థితి వరకు వచ్చిన మరొక నలుగురు కూడా దృష్టి మళ్లించుకోక తప్పింది కాదు.

అంతా ఒకరిమీద మరొకరు పడ్డారు. ఈ విధంగానైనా మీనాక్షిని తాకే అవకాశం రాలేదే అనుకొని ఎంతో వాపోయాడు కల్లీ లాల్జీ.

కాళ్ల దగ్గర పడుకున్న వాళ్లని తన్నుకొంటూ, వాళ్లచేత తిట్లు తింటూ కొందరు కిందకు దిగి సంగతి కనుక్కొని వచ్చారు. పట్టాల మధ్యన ఎవర్నో కాళ్ళు, చేతులు కట్టి అడ్డంగా పడేశారట! అతని ఒంటిమీద స్పృహ లేదట!

బండి ఇంక చాలాసేపటివరకూ కదలదని నిశ్చయించుకొన్నా రంతా. ఏదో స్టేషను అక్కడకు కొద్ది దూరంలోనే ఉంది. సంగతి తెలిసి టీ వాళ్ళు, చుట్ట, బీడీ, సిగరెట్ అమ్ముకొనే వాళ్ళు పరుగెత్తుకువచ్చి కేకలు మొదలు పెట్టారు. కంపార్ట్‌మెంటులోని చాలా మంది దిగిపోయారు, వాళ్లు చేసే దేమీ లేకపోయినా! పోనీ, ఇప్పుడయినా ఏదైనా అవకాశం దొరకదా? అనుకొన్నాడు కల్లీ లాల్జీ మీనాక్షి వైపు ఓరచూపు చూస్తూ. అబ్బే! ఆ ముసలాయన అప్పుడప్పుడే కదిలే మాదిరిగా కనిపించలేదు. కనీసం టాయిలెట్‌లోకి కూడా వెళ్లేటట్టు లేడు.

ఒక గంట గడిచింది. దగ్గరున్న స్టేషను నుంచి రైల్వే పోలీసులు వచ్చి ఆ వ్యక్తిని మోసుకుని వెళ్లిపోయారు.

ఇంజను గట్టిగా కూత పెట్టి బయలుదేరింది. నిరాశగా నిట్టూర్చాడు కల్లీ లాల్జీ.

తెలతెలవారుతూ ఉంటే బండి బెజవాడ చేరింది. గడ్డపాయన, బట్టతలాయన, మీనాక్షి దిగిపోయారు. ఇంకా చాలా మంది దిగిపోయారు. మరెవరో కొత్త వాళ్ళు ఎక్కారు. స్తబ్దుగా ఉన్న పెట్టెలో మళ్లీ కోలాహలం.

గడ్డపాయన తర్వాత ఆ బెర్తు ఆక్రమించుకున్న నేరో పాంటు హోల్డాలు పరుచుకొని పడుకోబోతూ "అరే... ఈ బ్రీఫ్ కేసు ఆయన మరిచి పోయాడా? లేక మీ ఎవరిదైనానా?" అని క్రింద కూర్చున్న వాళ్లని ఉద్దేశించి అడిగాడు. అందరూ తమది కాదన్నారు. అంతవరకూ కునికిపాట్లు పడుతున్నట్లున్న కల్లీ లాల్జీ చటుక్కున కళ్ళు విప్పి, మీదకు చూసి, "అది ... నాది" అన్నాడు. ఇతని కళ్లలోకి సూటిగా చూసి, ఆ బ్రీఫ్ కేసుని ఒక వారగా తోసి, హోల్డాలు పరుచుకొన్నాడు నేరో పాంటు.



లాగలేక లాగలేక ..

ఫోటో—ఎస్. ముతీర్ (బాపట్ల)

కల్లీ లాల్జీది కాదు ఆ బ్రీఫ్ కేసు. అయినా ఎవరిదీ కాదన్నారు కదా అనే ధైర్యంతో తన దన్నాడు. 'అంతకీ "వెరిఫికేషన్" జరిగితే, "నాది కూడా అక్కడే పెట్టాను. బహుశా మారిపోయి ఉంటుంది" అని తప్పుకోవచ్చుకదా?' అనే ధైర్యం.

'ఇంతకీ అందులో ఏముందో ఏమో! ఏం కలిసొచ్చినా కలిసొచ్చిందే! !'

ఎప్పుడు ఇంటికి చేరుతానా, ఎప్పుడు అందులో ఏముందో చూస్తానా? అని ఆత్రత!

ఎంత డబ్బున్న వాడికైనా, ఊరకనే డబ్బు వస్తున్నాదంటే ఆశ! ఆత్రత!!

బండి వాల్తేరులో ఆగేవరికి నాలుగయింది. రెండు బ్రీఫ్ కేసులు చెరో చేత్తో పట్టుకొన్నాడు కల్లీ లాల్జీ.

'దొరికిన కేసులో ఏమున్నాయో? బాగా డబ్బు ఉండి ఉండవచ్చు. కొంపతీసి దొంగనోట్లు కాని కావు కద!' అనుకొన్నాడు గేటు సమీపిస్తూ. ఆ అనుమానం రావడంతో గుండె వేగంగా కొట్టుకోవడం మొదలెట్టింది. అందరూ తన వైపే చూస్తున్నారనే అనుమానం. సి. ఐ. డి. లు వెంటపడుతున్నా రేమోనని భయం.

'కొంపకు చేరేవరకు క్షేమంగా ఉంటే చాలు. ఆ తరవాత బ్రహ్మరుద్రులకు కూడా తెలియకుండా అని మార్చగలడు! ఒక్కొక్కసారి ఇటువంటి వాటిలో ... అమ్మో ... హతుల శరీర భాగాలు ఉంటాయుట ! ! ... అయ్య బాబోయ్ ... అటువంటి బాపతు కాని కాదు కద?'

ఈ ఆలోచనతో కాళ్లలోంచి వణుకు మొదలైంది. కళ్లకి ఎదురుగా పోలీసులు... కటకటాలు మసక మసకగా కనిపించసాగాయి. వెంటనే ఇల్లు చేరాలని త్వర త్వరగా అడుగులు వేశాడు.

ఆ ఆత్రతలో రిక్షావాడు రెండు రూపాయిలు అడిగినా, బేరాలు ఆడుతూ టైము వృథా చెయ్యకుండా రిక్షా ఎక్కి కూర్చున్నాడు. రిక్షా మామూలు స్పీడులో వెళుతూ ఉంటే, "త్వరగా పోనీవోయ్" అని తొందరపెట్టాడు. తొందరగా తొక్కుతూ ఉంటే 'కొంపతీసి దేనికైనా గుద్దుకొని ఏక్సిడెంటు అయితే మళ్లీ అదొక చికాకు' అని ఆలోచించి, "మెల్లగా పోనీయ్" అన్నాడు.

విచిత్రంగా చూశాడు రిక్షావాడు కల్లీ లాల్జీ వేపు.

రిక్షా ఫౌల్ట్రీ దగ్గర ఆగింది. అక్కడ కాదు వాళ్ల ఇల్లు. కాని, ఎందుకయినా మంచిదని అక్కడ రిక్షా దిగి, కాలినడకన సందులు గొందులు తిరిగి, మరొక అరగంటకి ఇల్లు చేరాడు కల్లీ లాల్జీ.

ఇల్లు తలుపు తాళం వేసి ఉంది. 'భార్య సినిమాకి వెళ్లి ఉంటుందని, ఇదీ ఒకందుకు మంచిదే' అనుకొని డూప్లికేట్‌తో తాళం తీసి లోపలికి వెళ్లి, పావు గంట శ్రమపడి దొరికిన బ్రీఫ్‌కేస్ తాళాలకు తాళం బద్దలు కొట్టాడు. ఆ పావుగంటా అతని ఆత్రత వర్ణనాతీతం. అందులో ఏముందో చూసే వరకు అతని మనసు నిలబడలేదు.

మూత తెరిచిన కల్లీ లాల్జీకి అందులో రెండు జతల బట్టలు, రంగు అంటుకొన్న ఉత్తరీయం, పంచ, రెండు నాటికల పుస్తకాలు, ఒక వెండి మెడల్, మరికొన్ని చిల్లర సామాన్లు కనబడి, అది ఒక నటుడి పెట్టె అని చెప్పక చెబుతున్నాయి.

'ఛప్! దీనికోసమా నా "వేల్యుబుల్ టైము"ని ఆలోచిస్తూ "వేస్ట్" చేశాను' అనుకొంటూ ఆ పెట్టెను అక్కడే పడేసి, మొహం కడుక్కొని, తాళం వేసుకుని భాగస్వామి ఇంటికి బయలుదేరాడు.

యజమాని ఇంట్లో లేడని తాళంకప్ప జవాబు చెప్పింది.

'మరొకవాడు ఇంట్లో ఉండి ఏడిశాడు కనుకనా? ఏ క్లబ్బులోనో ఒంటి మీద స్పృహ లేకుండా పడి ఉంటాడీపాటికి' అనుకొని రిలీఫ్‌కోసం సినిమాకెళ్లాడు కల్లీ లాల్జీ. సినిమా అయ్యాక, అలసటగా ఇంటికి చేరాడు. భార్య ఇంకా రాలేదు. 'తెలుగు సినిమా కెళ్లి ఉంటుంది' అనుకొని లోనికి వెళ్లాడు.

అంతకు ముందు గాభరాలో, ఆత్రతలో గమనించలేదు కాని, టేబిల్ మీద ఒక కాగితం రెపరెపలాడుతూ దృష్టి నాకర్షిస్తూంది. అది తీసి, చదివి, 'తన భార్య సర్వస్వం పట్టుకొని తన భాగస్వామితో కలిసి పారిపోయిం'దని తెలుసుకొనేసరికి కల్లీ లాల్జీ గుండె అతి వేగంగా కొట్టుకోవడం మొదలెట్టింది. గది, అందులో సామాను గిర్రున తిరుగుతూ కనిపించాయి. అందులో మసక మసకగా అప్పులపాలై మునిగిపోతున్న నావలాంటి, వేలంలో దుప్పటిలాంటి వ్యాపారం కనిపించసాగింది. గుండె ఇంకా తీవ్రంగా కొట్టుకొంటూంది. చేతిలోని కాగితం గాలి కెగిరిపోగా, నిస్త్రాణంగా అలా ... అలా ... కుర్చీలోకి జారిపోయాడు కల్లీ లాల్జీ! ★